# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 06 ఫిబ్రవరి 2025

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు 8


## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం




2



# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్షా
- ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి5(నినాదం న్యూస్):** కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో దైవ దర్శనం కల్పించడంలో సామాన్య ప్రజలకు పెద్దపీట వేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలపై జరిగిన సమీక్షా సమావేశానికి ఎంఎల్ఎ మల్లారెడ్డితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ఈ నెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకొని దైవదర్శనం కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలుఈ నెల 24 నుండి మార్చి 1 వ తేదివరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ ఉత్సవాలకు 6 నుండి 7 లక్షల మంది భక్తులు హాజరవుతారని, జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు ఒకరికొకరు సమన్వయం మిగతా2లో

### లక్ష్మి నివాసుడికి కల్వ పువ్వులతో

# అపురూప దర్శనం

**అల్వాల్, జనవరి 5 (నినాదం న్యూస్):** దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నిలిచిన లక్ష్మీనివాసుడికి కలవ పువ్వులతో అపురూప అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. విశేషమైన మాఘమాసంలో విష్ణుమూర్తి కి ప్రీతికరమైన బుధవారం లక్ష్మీప్రదమైన గోమతి చక్రాల మాలతో, లక్ష్మి నివాసమైన కలువలు, ఎదపై వ్యూహ లక్ష్మలతో భక్తులకు దర్శన భాగ్యాన్ని అని గ్రహిస్తున్న శ్రీ లక్ష్మీ వల్లభుడు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాద లు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సుధాకర్, శ్రీవారి సేవ భక్త బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అంతుచిక్కని వైరస్..

## ఆందోళనలో కోళ్ల పెంపకందారులు..



- వైరస్‌తో లక్షలు కోళ్లు మృత్యువాత
- మొన్న వీఎం బంజరు, నేడు కల్లూరు
- రాష్ట్రం అంతటా వ్యాపించనుందా?
- చికెన్ తినేవారు జర జాగ్రత్త

**కోదాడ, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** మీరు చికెన్ ప్రియులా.. వారానికి కనీసం రెండు, మూడు సార్లు అయిన తింటారా.. అయితే మీకు ఇది బ్యాడ్ న్యూసే. ఎందుకంటే చికెన్ అంటే ఇష్టపడని మాంసం ప్రియులు ఉండరు. అంతెందుకు పక్కింట్లో చికెన్ వండితే మన ఇంట్లో వారి నోట్లో నీళ్లు ఊరుతాయి. చికెన్ బిర్యానీ అయితే ఇక చెప్పనవసరం లేదు. పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు లొట్టలేసుకుంటూ తింటారు. అది చికెన్‌కు ఉన్న క్రేజ్. మటన్ ధర ఎక్కువగా ఉండటం, ఫిష్ చాలా మందికి నచ్చకపోవడం కూడా చికెన్ ఇష్టపడడానికి కారణం అని చెప్పొచ్చు. అయితే చికెన్ ప్రియులకు తాజాగా షాకింగ్ న్యూస్ తగిలింది. అసలు విషయం ఏంటంటే కోళ్లు అంతు చిక్కని వైరస్‌తో మృతి చెందుతున్నాయి.

**పిట్టల్లా రాలుతున్న కోళ్లు..**

ఏం జరుగుతుందో తెలియదు. ఏ మహమ్మారి సోకిందో కానీ కోళ్లు.. పిట్టల్లా రాలుతున్నాయి. అంతుపట్టని వైరస్ ఎఫెక్ట్‌కు తెలుగు రాష్ట్రాల్లోని నాటు, బాయిలర్ కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాతపడుతున్నాయి. షెడ్డులో ఒక్క కోడికి వైరస్ సోకితే.. సాయంత్రానికి మిగతా కోళ్లకు పాకి అవి కూడా చనిపోతున్నాయి. దాంతో కోళ్ల ఫారాల యజమానులు గతంలో ఎన్నడూ లేనంత నష్టాలను చవిచూస్తున్నారు. వైరస్ కారణంగా కోళ్లు చనిపోతే ఆ షెడ్డులో మూడు నెలల వరకు మరొక బ్యాచ్ పిల్లలు వేసే అవకాశం ఉండదు. దాంతో యజమానులకు నష్టం పెరిగిపోతోంది.దీంతో కోళ్ల పరిశ్రమ తీవ్రంగా ప్రభావితమవుతున్నది. వేగంగా వ్యాపించే వైరస్ కారణంగా కొన్ని గంటల వ్యవధిలోనే ఫామస్ లో కోళ్లు చనిపోతున్నాయి. దీంతో కోళ్ల పెంపకం దారులు భారీ నష్టాలు ఎదుర్కొంటున్నారు. వైరస్ కారణంగా సూర్యాపేట జిల్లాలోని కోళ్ల ఫారంలలో ఇప్పటివరకు వేల సంఖ్యలో కోడి పిల్లలు మృత్యువాత పడ్డాయని తెలు స్తున్నది.

**కల్లూరులో ప్రబలుతున్న వైరస్..**

ఈ వైరస్ నాలుగేళ్ల క్రితం పశ్చిమగోదావరి జిల్లాలో కోళ్ల పరిశ్రమను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇప్పుడు మరోసారి అదే జిల్లా నుంచే తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో కూడా ప్రబలుతున్నది. ఖమ్మం జిల్లా వీఎం బంజర, కల్లూరు మండలాలకు పాకింది. కల్లూరు మండలంలో వైరస్ ప్రభావం తీవ్రంగా ఉంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని కారాయిగూడెంకు చెందిన పౌల్ట్రీ రైతు నాగేశ్వరరావు, ఉప్పలయ్యకు చెందిన పదివేల బాయిలర్ కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఇది కేవలం ఆ గ్రామంలోని సిచ్యూవేషన్ మాత్రమే. అలాంటి సీన్లు తెలుగు రాష్ట్రాల్లోని అనేక పౌల్ట్రీల్లో ఈ మధ్య కనబడుతున్నాయి. పది లక్షల నష్టం వాటిల్లిందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన మిగతా2లో





## ఘనంగా భారసాల వేడుకలు

**మహేశ్వరం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** సింబల్ ప్యాలెస్ కు చెందిన యజమాని శ్వేత రాజారాం చౌహాన్ కొడుకుకు నామకరణం అట్టహాసంగా నిర్వహించారు. మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని రామావత్ ధోళి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్లో బాబు పుట్టిన 21 రోజుల తర్వాత పండుగల నిర్వహించిన బారసాల వేడుకకు బంధుమిత్రులను ఆహ్వానించారు. అందంగా అలంకరించిన ఊయలలో వేసి ఆ అశ్వత్ చౌహాన్ కు ఆశీస్సులు అందజేశారు. భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దుదూ చౌహాన్ నామకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. అనంతరం బంధుమిత్రులతో సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లచ్చి భాయి, మంగ్య నాయక్, ఘూష్య నాయక్, సర్య నాయక్, సోనా భాయి, సొమ్లు నాయక్, కాంబ్లీ భాయి, కోటి భాయి, విజయ భాయి గోపాల్ నాయక్, భారతి కిషన్ నాయక్, రాము చౌహన్, మాజీ సర్పంచ్ రామావత్ కళ్యాణి తుల సిరాం నాయక్, ప్రేమ జవహర్ లాల్, రామావత్ పత్యా నాయక్, రూప్ సింగ్ నాయక్, రామావత్ అమృ నాయక్, చిన్నారి అదిరా చౌహన్, బిందు పృధ్వీరాజ్ చౌహాన్, భగవాన్ చౌహాన్, రామావత్ శ్రీకాంత్ శిల్పా బాయి, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ పద్మతారాసింగ్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు
- మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ అమలు జరపాలి




**ఖమ్మం, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏక్ సభ కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కా సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మాన్యశ్రీ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

**(మొదటిపేజీ తరువాయి..)**

చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి తో మాట్లాడి తప్పకుండా అందిస్తామని అన్నారు. మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ మాట్లాడుతూ మన జిల్లాలో కీసర గుట్ట (కేసరగిరి) శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా, వైభవంగా జరుపుకుంటామన్నారు. ఈసారి కూడా బ్రహ్మోత్సవాలను ఘనంగా వైభవంగా జరుపుకునేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దైవ దర్శనానికి ఏర్పాటు చేసే 6 క్యూ లైన్ లలో మూడు క్యూ లైన్ లను సామాన్య భక్తులకు ఏర్పాటు చేసి వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని కలెక్టర్ ఆలయ అధికారులను ఆదేశించారు. శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్ లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు, నిత్యావసరాలు కావలసిన నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ సూచించారు. 24 గంటలు పారిశుధ్య కార్మికులతో దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతమంతా పరిశు భ్రాంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ స్థలంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా తగిన రీతిలో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. స్థానికంగా ఉన్న వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, అవసరమైన చోట మరుగుదొడ్ల మరమత్తులు, లేని చోట తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు



చేయాలన్నారు. నిరంతరాయంగా విద్యుతు సరఫరా చేసి రహదారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. కొలను దగ్గర గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. 24 గంటల పాటు అంబులెన్సులతో కూడిన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య అధికారిని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాల నుండి అదనపు బస్సులను, ఏర్పాటు చేయాలనీ ఆర్టీసీ అధికారులను సూచించారు. వయోవృద్ధులు, దివ్యంగులకు ఇబ్బంది కలుగకుండా వై జంక్షన్ నుండి దేవాలయం వరకు ఉచిత ఆటోలను, షెటిల్ బస్సులను ఉంచాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్కడికక్కడే సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పొలిసు శాఖ వారు తగిన బందోబస్తు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయం తో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ వారు పర్యవేక్షించాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో అగ్ని మాపక సిబ్బంది, ఫైర్ ఇంజిన్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.



డిసిపి పద్మజ మాట్లాడుతూ కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహాణలో జిల్లా అధికారులందరు వారివారికి కేటాయించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్ల నిర్వహాణలో ఏవైన సమస్యలు వస్తే సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లురాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరు పాల్గొన్నారు.

# అంతుచిక్కని వైరస్.. ఆందోళనలో కోళ్ల పెంపకందారులు..

**(మొదటిపేజీ తరువాయి..)**

కోళ్ల శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌కు పంపించారు. మృత్యువాతపడ్డ కోళ్లను రోడ్డు పక్కల పూడ్చొద్దని సూచిస్తున్నారు. ఈ వైరస్ ప్రభా వాన్ని తగ్గించేందుకు కోళ్లను గుంపులుగా ఉంచొద్దని, శుభ్రత పాటించాలని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలని వ్యాపారులు, పెంపకందారులకు వైద్యులు సూచిస్తున్నారు. కల్లూరుతో పాటు యజ్ఞనారాయణపురం, వెన్నపల్లి, నారాయణపురం తదితర ప్రాం తాల్లో కూడా కోళ్ల మరణాలు భారీగా నమో దయ్యాయి. ఖమ్మం సరిహద్దు ప్రాంతం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం పరిధిలో ని మోతే కావడంతో మోతే, మునగాల, ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కోదాడ రూరల్ ప్రాంతాలలో కొన్నిచోట్ల కోళ్ల ఫారంలో భారీగానే కోళ్ళు చనిపోతున్నాయి. వైరస్ కారణంగా చనిపోతున్నాయా ఇతర కారణాల అనేది తెలియక పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు. ఫలితంగా యజమానులు భారీఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో కోడి మాంసం తినడం ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**వైరస్ వ్యాప్తికి నివారణ..**

వైరస్ సోకిన కోడి వల్ల సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఇతర కోళ్లకు కూడా వైరస్ సోకే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫామ్స్ లో మాస్కులు, గౌజులు వంటివి ఉపయోగించి జాగ్రత్తగా వ్యవహరించాలని చెబుతున్నారు. మృత్యువాత చెందిన కోళ్లను రహదారుల పక్కన సంచుల్లో వేయడం వల్ల వైరస్ మరింత వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంద న్నారు. కోళ్ల కళేబరాలను మూడు అడుగుల లోతులో గోతి తీసి పూడ్చి, సున్నం వేసి నశింపజేయాలని, లేదా కాల్చేయాలని సూచిస్తు న్నారు. ఈ విధంగా చేస్తే వైరస్ వ్యాప్తి నుంచి మిగిలిన కోళ్లను రక్షించవచ్చు.

**ఆందోళన వ్యక్తం చేస్తున్న పెంపకందారులు**

ఈ వైరస్ కారణంగా మార్కెట్లో కోళ్ల ధరలు పడిపోవడం, అమ్మకాలు



తగ్గడం వంటి పరిణామాలు ఏర్పడే అవకాశముంద ని పెంపకందారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికీ కొంతమేరకు నష్టపోయిన ఫౌల్ట్రీ యజమానులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. భారీగా చికెన్ ధరలు సైతం తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**కొక్కెర వ్యాధి సోకినట్లు ప్రాథమిక నిర్ధారణకు..**

వీఎం బంజరు పౌల్ట్రీ ఫామ్లలో కోళ్లకు తీవ్ర మైన కొక్కెర వ్యాధి సోకినట్లు ప్రాథమికంగా గుర్తించాం. కల్లూరు పౌల్ట్రీలో వైరల్ ఇన్ఫె క్షన్ లేదు. హైదరాబాద్ వీబీఆర్ నివేదిక ఆధారంగా తుది నిర్ణయం ఉంటుంది. సాధారణంగానే చలికాలంలో కోళ్లకు ఇమ్యూనిటీ తక్కువ ఉంటుంది. పౌల్ట్రీ షెడ్లలో కోళ్లకు వైరల్ ఇన్ఫెక్షన్ సోకినట్లు, బయో సెక్యూరిటీ సరిగా లేనందువల్ల అతి తీవ్రమైన వ్యాధి గుర్తించినట్లు తెలిపారు. కోళ్ల మృత కళేబరాల ను ఎప్పటి కప్పుడు డిస్పోజ్ చేయాలని, డిస్ ఇన్ఫెక్షన్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి5 (నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కోయగూడా(గురుడు పేట) ఐటీడీఏ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవి విరమణ పొందిన ఆత్రం దేవయ్యను మొగడ్ దగడ్ ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల సిబ్బంది, అధికారులు శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఐ టి డి ఏ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. రమాదేవి, అదనపు డైరెక్టర్ కమర్ హుస్సేన్, జిసిడిఓ కే. శకుంతల పదవి విరమణ పొందిన దేవయ్య దంపతులను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటిడీఏలో ఆత్రం దేవయ్య సేవలు చిరస్మరణీయమన్నారు. జిల్లాలోని అనేక గిరిజన పాఠశాలల్లో పనిచేసి ఎందరో విద్యార్థులకు విద్యనందించారని ఆయన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం ఆయన యొక్క శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల మండలం ఇంచార్జ్ విద్యాధికారి జి. హనుమంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, సలుగుపల్లి ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, పీజీ హెడ్ మాస్టర్ నానాజీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

- **ఖానాపురం గ్రామం మాజీ సర్పంచ్, ముదిరాజు సంఘం నాయకులు గాదే వెంకన్న**




**కోదాడ, ఫిబ్రవరి5 (నినాదం న్యూస్) :** ఎంత జనాభాకు అంత వాటా.. ఇదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మాట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే స్ఫూర్తితో పని చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని... అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్ ,ముదిరాజు సంఘం నాయకులు గాదే వెంకన్న హర్షం వ్యక్తం చేస్తూ.. బుధవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతి నివాస గృహంలో ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలకు న్యాయం చేసే విధంగా కులగనణ సర్వే ఉందనీ, రాష్ట్ర ఆవిర్భావం నుంచి పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను, ముఖ్యంగా బీసీలను అణగదొక్కింది. స్థానిక ఎన్నికల్లో 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి వారికి తీరని అన్యాయం చేసింది. బీసీలకు వారి జనాభా ప్రకారం వాటా దక్కాల్సిందేనని నాడు కాంగ్రెస్ చేసిన పోరాటాన్ని అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదు. అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల సమయం తీసుకుని పక్క ప్రణాళికతో సర్వే చేసిందని, అందుకే ప్రజలు ఈ సర్వేను విశ్వసిస్తున్నారన్నారు. బీసీల పక్షపాతిగా నిలుస్తున్న ఈ ప్రభుత్వానికి ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# చరిత్రాత్మక దినం

- **దేశానికికే తెలంగాణ రోల్‌మోడల్**
- **కాంగ్రెస్‌తోనే సమాజిక న్యాయం సాధ్యం**
- **వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**
- **కుల గణన, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై సంబురాలు**
- **రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం**



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్) :** ఫిబ్రవరి 4వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని చరిత్రాత్మక రోజు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు కీలక సామాజిక ప్రక్రియలు నిన్నటి రోజు పూర్తవడంతో దేశంలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా బీసీ కుల గణనకు చట్టబద్ధత కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండంపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా నాయిని మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ మీద ఇతర పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొ ట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కొన్ని పార్టీల నాయకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆమోదించగాపోగా ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. బీసీల సంఖ్య తగ్గిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల రాజకీయ ఉనికి దెబ్బ తింటుందని కొందరు మూరు?లు తమ అభద్రతభావాన్ని చెప్పలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసిందని, సమాచార హక్కు చట్టం తెచ్చిందని, రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ సైనికులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ మెంబెర్ ఈవీ శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఆర్టీఏ నెంబర్ పల్లకొండ సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**





**మంథని టౌన్, ఫిబ్రవరి5 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ, ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ శాసనసభ లో రెండు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడంసంతోషక రమన్నారు. ఎన్నో ఏళ్ళు గా పెండింగ్ లో ఉన్న బిసి కులఘనను, ఎస్సీల వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో నిలిచిపోతాయని వారు కొనియాడారు. సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీ లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులఘనన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయని వారు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా కులగానణ చేసి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీల లో భాగంగా బీసీలకు, ఎస్సీ లకు సంబంధించిన ఏ బి సి డి కుల వర్గీకరణలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బిల్లును పాస్ చేయించారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోకుశివ, యూత్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, పేరవేణి లింగయ్య యాదవ్, మూల పురుషోత్తం రెడ్డి, మంథని సత్యం, ఐలి శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, బూడిద శంకర్, అక్క పాక శంకర్ పాల్గొన్నారు.

# ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**- ధన్యవాదాలు తెలిపిన గుండెపుడి గ్రామ బీఆర్ఎస్ నాయకులు**



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 05(నినాదం న్యూస్) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామపంచాయతీ అభివృద్ధికి బిఆర్ ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మూడు లక్షల 50 వేల రూపాయలతో రెండు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది... చీకటిలో ఉన్న గ్రామానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లైట్లను ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకంగా గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గుండెపుడి గ్రామానికి వచ్చే రోడ్లన్నీ గుంతలు గా మారాయని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్లను మరమ్మతు చేసి సీసీ రోడ్లు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పులుసు చిరంజీవి మాజీ వార్డ్ మెంబర్ బోడపట్ల రవి, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యామిని రామమూర్తి,సోమగాని శ్రీనివాస్,గ్రామ నాయకులు బోడపట్ల సుధాకర్, కోట వెంకటరెడ్డి,గాయం జగదీశ్వర్ రెడ్డి,గంట్ల సోమిరెడ్డి,గడ్డం ఉపేందర్ రెడ్డి, బోడపట్ల రేనయ్య, ఆనబత్తుల పరమేష్,రేఖ ఉప్పలయ్య గ్రామ యూత్ నాయకులు బై రోజు దేవేంద్ర చారి, సుంకు శ్రీనివాస్,సూరబోయిన ప్రవీణ్ కుమార్,నాగరాజు,లింగ్యా,బర్మావత్ శ్రీరాములు,సేవ్య,భద్రు,నాగ్య, పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే బీసీలకు సామాజిక న్యాయం

- ప్రతిపక్షాలపై ఫైర్ అయిన కోదాడ కాంగ్రెస్ నేతలు
- మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు పాలాభిషేకం




**కోదాడ, ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** కాంగ్రెస్ తోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుంది అని జిల్లా గ్రంథాలయ చైర్మన్, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు అన్నారు.బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో ఏ రాష్ట్రం చేయని బీసీ కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తమ్ నేతృత్వంలో బీసీలకు న్యాయం జరిగిందని ..కోదాడ కాంగ్రెస్ సీనియర్ నేతలు  హర్షం వ్యక్తం అనంతరం ఉత్తమ్ దంపతులకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది,తెచ్చింది సోనియా గాంధీ  అని అన్నారు.గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో బీసీ కులగణన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఓర్వలేక తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఒక్కరోజు సర్వే చేసి చేతులు దులుపుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల కాలంలో కుల గణన అధికారులతో అంగన్వాడి టీచర్లతో పూర్తిస్థాయిలో నివేదికను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, రాజు, సుందరి వెంకటేశ్వర్లు, కట్టబోయిన శ్రీనివాస్, బాబా, ,సైదుబాబు, గాదే వెంకన్న, శ్రీను, సూర్యనారాయణ, బాగ్దాద్, బ్రహ్మయ్య, షరీఫ్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ హెచ్‌పీఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జిగా రవి నాయక్

- కండువా కప్పి నియామక పత్రం అందజేసిన ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 05(నినాదం న్యూస్) :** లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పీఎస్)గుగులోతు భీమా నాయక్ చేస్తున్న వీరోచితమైన పోరాటాలకు ఆకర్షితుడై మరిపెడ మండల కేంద్రంలో జిల్లా ప్రధాన సలహాదారుడు విష్ణు నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్ సమక్షంలో రవినాయక్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది.లంబాడీ హక్కుల పోరాట సంఘం చేసే ప్రతి పోరాటంలో ముందుకు నడుస్తానని,నాకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి లంబాడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తానని,భవిష్యత్తులో జరిగే ప్రతి పోరాటంలో ముందుంటానని రవి నాయక్ తెలియజేశారు.త్వరలో భారీ బహిరంగ సభ సైతం నిర్వహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎడలి వెంకన్న,ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమోజీ నాయక్ పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ వైపు అడుగులు



**నర్సంపేట, ఫిబ్రవరి 5(నినాదం) :** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్  ఆధ్వర్యంలో నఅమరవీరుల స్తూపం దగ్గర నరేంద్ర మోడీ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. ప్రతి భారతీయుడి కలలను నెరవేర్చే బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ తో పొదుపు,పెట్టుబడులుపెరుగుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.  ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు.  కొత్త ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విశ్వకర్మలు, మహిళలు, స్వయంసహాయక సంఘాలు, ఎంఎంఎస్ఎంఈ లు, భారీ వ్యాపార సంస్థల అవసరాలు తీర్చేలా ఇండియా పోస్ట్ పనిచేస్తుందని తెలిపారు. 50 కోట్ల రూపాయలతో విద్యారంగం కోసం ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. రానున్న ఐదేళ్లలో మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులలో వైద్య సీట్లు 75 వేలకు పెంచాలనే లక్ష్యంతో వచ్చే సంవత్సరం కొత్తగా 10వేల అదనపు సీట్లు తీసుకురానున్నట్టు తెలిపారు.ఉచితాల పేరుతో ప్రజలను మాయ చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు  భయం కలిగించిందని, అమెరికా డీప్ స్టేట్, చైనా,పాకిస్తాన్, కమ్యూనిస్టులు, నేరగాళ్లు, మాఫియా లకు దేశం అంటే ద్వేషం నింపుకున్న ప్రతి ఒక్కరిని ఈ బడ్జెట్ భయపెట్టిందన్నారు.12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే  ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయని ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో  రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,ఆబోతు రాజు యాదవ్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు,జుర్రు రాజు,బోడ గోల్యా,జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల్లా రామచందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, సీనియర్ నాయకులు  ఠాకూర్ రవీందర్ సింగ్, కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ, కొంపెల్లి రాజేందర్,  నియోజకవర్గ బిజెపి నాయకులు జూలూరు మనీష్ గౌడ్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మరియు  నియోజకవర్గ బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**నర్సంపేట, ఫిబ్రవరి 5(నినాదం):** ఎన్నికల ముందు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చాక నయా మోసానికి తెర లేపిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకుబీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నర్సంపేట, ఫిబ్రవరి 5(నినాదం):ఎన్నికల ముందు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చాక నయా మోసానికి తెర లేపిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఖానాపురం మండలం బుదరావుపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి, బీసీ లకు 42 ఇచ్చి ఆ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తానని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడితో కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకుని తీరా రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను నయా మోసానికి తెరలేపింది.అసెంబ్లీ సాక్షిగా మేము చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి మా పార్టీ పక్షాన బీసీలకు 42 శాతం ఇస్తామని,ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి పూనుకుంటున్నదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా కేంద్రానికి బాధ్యత అప్పగించిందన్నారు.కెసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణ సర్వేలో లేదనేది స్పష్టంగా అర్థమవుతున్నధన్నారు .ఎన్నికలకు ముందు కేసీఆర్  విడుదల చేసిన 5000 రూపాయలు మాత్రమే రైతుబంధు కింద రైతులకు ఖాతాలో వేసి చేతులు దులుపుకున్నారన్నారు.రైతులకు డబ్బులు విడుదల చేశాకే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శాసనసభ్యులకు రైతుల చెప్పుల దండలే స్వాగతం పలుకుతాయన్నారు.మోసపోయిన ప్రజల చెప్పుల దండలే స్వాగతం పలుకుతాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ఇంత ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఏదీ లేదని పెద్ది ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య

**పెద్దపల్లి 05 (నినాదం) న్యూస్ :** పెద్దపల్లి మండల తహసీల్దార్ గా,డి. రాజయ్య బుధవారం విధుల్లో చేరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన బదిలీ ల్లో భాగంగా పెద్దపల్లి లో తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజ్ కుమార్ ను మంథని కి బదిలీ చేయగా,అక్కడ విధులు నిర్వహిస్తున్న రాజయ్య ను పెద్దపల్లి కి బదిలీ చేసారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రాజయ్య కు, డిప్యూటీ తహసీల్దార్ లు విజేందర్, స్వప్న,సీనియర్ అసిస్టెంట్ రాజి రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాకేత్,అర్.ఐ, లు రాజిరెడ్డి,భాను తో పాటు సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



### ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వ

# నిర్ణయాన్ని స్వాగతిద్దాం

**- ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భక్తి చేయాలి**

**- సబ్ ప్లాన్ నిధులతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరణ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు ప్రకటించడాన్ని ధర్మసమాజ్ పార్టీ స్వాగతిస్తుందని హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు అన్నారు. బుధవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కోసం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని సిఫార్సులను పరిగణలోకి తీసుకొని ఎస్సీ రిజర్వేషన్లను సమన్యాయ దృష్టితో మూడు గ్రూపులుగా వర్గీకరించి రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపి అమలు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయ మన్నారు ఈ చట్టాన్ని విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో చిత్తశుద్ధితో పారదర్శకంగా అమలు చేయాలి మెజార్టీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు అందరూ కలిసి ఉమ్మడి హక్కుల కోసం పోరాటం చేయాలి రెండు లక్షల పైగా ఉన్న ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు కోసం ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ల ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాల కోసం పోరాటం చేయాలన్నారు భూమిలో వాటా కోసం సంపదలో వాటా కోసం రాజ్యంలో సబ్బండ వర్గాల వాటా కోసం స్వరాజ్య స్థాపనకు ప్రజలందరూ కలిసి ఉద్యమించాలని ధర్మ సమాజ్ పార్టీ పిలుపునిస్తుందని బొంకూరి రాజు అన్నారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూరు లోని ఎస్బిఐ ప్రక్కనగల వెంకట సాయి గార్డెన్లో ఈరోజు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయబోతున్నట్టు పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ తెలిపారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం గురువారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తెలిపారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పిఎ



**ఖమ్మం, ఫిబ్రవరి05(నినాదం):** దశదిన కార్యక్రమం ని కి మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిఏ రవి కిరణ్ నారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని రుద్రంకోట గ్రామానికి చెందిన బిళ్లకంటి నారాయణ దశదిన కర్మకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిఏ రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్,15డివిజన్ ప్రెసిడెంట్ రవి,నాయకులు సత్యవర్ధన్ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు. నారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ముల్కనూర్‌లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

### ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు





**భీమదేవరపల్లి ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో పెద్దమ్మ తల్లి జాతర వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఉదయం వేద పండితులు గోపూజ, పంచగవ్యప్రాసన, రక్షాబంధనం, అఖండ దీపారాధన, హోమాలు నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామస్తులు బిందెలతో నీటిని తీసుకువచ్చి అమ్మవారి విగ్రహానికి అభిషేకాలు చేసి, సాయంత్రం ధ్వజారోహణ, బేరి పూజ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మ వారిని దర్శించుకుని, బోనాలు సమర్పించారు. ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. నేడు సామూహిక హోమం, కుంకుమార్చన, రేపు పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు ప్రధాన పూజారి నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ విధానాలను ఉపసంహరించుకోవాలి

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్) :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కుత్బుల్లాపూర్ మండల్ షాపూర్ నగర్ లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఐఎన్ టి యుసి రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ఉమా మహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కీలుకానీ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేసే దానికోసం 2019 లో వేతనాల కోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్ , సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత ఆరోగ్యం, నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కార్మిక హక్కుల్ని కాలరాసి యజమానులకు కార్మికుల్ని బానిసలుగా మార్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ రూపంలో అమలు చేయాలని, కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాల రాయడం తప్ప మరొకటి కాదని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ల లాభాల కొరకు, కార్మికుల పని దోపిడీ కీ మరింత తీవ్రతరం చేసేందుకు ఈ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుపట్టారు. ఈ ప్రమాదాన్ని గుర్తించి ఈ చట్టాలను కార్మికులు వ్యతిరేకిస్తున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. కొత్త యూనియన్ల రిజిస్ట్రేషన్ లను 45 రోజుల్లో పూర్తి చేయాలన్న నిబంధనలను నిలుపుదల చేయడం అమానుషంగా పేర్కొన్నారు. కార్మికులను ఈ కోడ్స్ ను అడ్డుపెట్టుకొని కార్మికులను హైయర్, ఫైర్ పద్ధతులో ఇష్టం వచ్చినట్లు తొలగించడం ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ తో నోటీసు ఇవ్వకుండా బెనిఫిట్స్ ఇవ్వకుండా తొలగించడం ఇంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వందమందికి పైన కార్మికులు పనిచేస్తున్న కంపెనీల లే ఆఫ్ లాక్ అవుట్ ప్రకటించాలన్న, మూసివేయాలన్న ప్రభుత్వ అనుమతి లేకుండా యాజమాన్యం నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పించడం కార్మికుల కుటుంబాలను వీధిపాలు చేయడమేనని ఎద్దేవా చేశారు. 300 మంది కి పైగా కార్మికులు ఉంటేనే తప్ప ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే నిబంధన వల్ల 90 శాతం మంది కార్మికుల బ్రతుకులు ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి దాపురించడం మరో దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల ప్రాణాలకే భద్రత లేకుండా పోవడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, బోనస్, కనీస వేతనాలు అమలు వంటి ప్రాథమిక చట్టాల అమలు అధోగతి అయ్యే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులు కాలరాసే ఏ ప్రభుత్వమైనా తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు గూడ ఐలయ్య, దేగల సతీష్ కుమార్, జనార్ధన్ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్ నరసింహా రెడ్డి అశోక్ రెడ్డి సిఐటియు నాయకులు పసుల అంజయ్య, ఈ దేవదానం కే శీను, బి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి



వైరా ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్): వైరా మండలంలోని వల్లాపురం గ్రామంలో మొక్కజొన్న పంటకు సాగునీరు పెట్టేందుకు పొలానికి వెళ్లిన రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి చెందిన వడ్డేపూడి రమేష్ (43) తనకున్న ఎకరం పొలంతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో తాను సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు మోటర్ల సహాయంతో తాగునీరు పెట్టెందుకు పొలం వద్దకు వెళ్ళాడు. రమేష్ పొలం వద్ద విద్యుత్ మోటార్ నడుస్తూ పొలం వద్ద ఎవరు కనబడకపోవడం గమనించిన మరో రైతు యలమాటి లక్ష్మణ్ రమేష్ కోసం గాలించగా పొలాల సమీపంలో ఉన్న బావి వద్ద రమేష్ చెప్పులు, కండువా కనిపించాయి. దాంతో స్థానిక రైతు లక్ష్మణ్ రమేష్ భార్య కృష్ణవేణికి స్థానికులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినాడు. ఆ తర్వాత స్థానికులు రమేష్ కోసం బావిలో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య కృష్ణవేణి కుమార్తె కీర్తి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై ఏవికే భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

### త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, ఫిబ్రవరి 5 ( నినాదం న్యూస్) : ప్రముఖ ఫోక్స్కాన్ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు బుధవారం మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూస్ ప్రక్రియల కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ ఫాక్స్కాన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నియోజకవర్గ వ్యాప్తంగా మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూస్ ప్రక్రియల కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ ఫాక్స్కాన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం కి చేస్తున్నాం అని... నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. 'ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన...




జమ్మికుంట, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్): పేద,మధ్యతరగతి ప్రజలపై పన్నులు వేసి కార్పొరేట్ పెద్దలకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ప్రజల తక్షణ మౌలిక అవసరాలకు కేంద్ర బడ్జెట్ దారుణంగా ద్రోహం చేసిందని అన్నారు.మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోవడం కారణంగా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలు వస్తున్నాయని ప్రజల డిమాండ్ పరిష్కరించడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు మరిన్ని రాయితీలు ఇవ్వడం జరిగి%శీ%దని తెలిపారు.కార్మిక కర్షక లోకానికి కోతలు పెట్టడం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని సంపన్నులపై బదా కార్పొరేట్ సంస్థలపై పన్నులు విధించడం, ఉపాధి కల్పనకు సహాయపడేలా ప్రభుత్వ పెట్టుబడులను విస్తరించడం, కనీస వేతనాలకు హామీ బదులుగా అందుకు విరుద్ధమైన పంథాను కేంద్రప్రభుత్వం ఎంచుకుందన్నారు.ప్రైవేటు పెట్టుబడులను పెంపొందించి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడం, నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది.ద్రవ్యోల్బణం పరిగణలోకి తీసుకుంటే ఆహార సబ్సిడీలు వ్యవసాయం దాని అనుబంధ కార్యకలాపాలు విద్యా, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి రంగాలపై పెట్టే ఖర్చు గత ఏడాది కంటే బాగా తగ్గిపోయిందని విమర్శించారు. అందుకని ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం, వేతనాలు పెంచడం ద్వారా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు 86 వేల కోట్ల వద్దే నిలిచిపోయిందని 12 లక్షలకు ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఒక వర్గాన్ని ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టిందని తెలిపారు. కానీ ధరల పెరుగుదల, జిఎస్టి వంటి పన్నులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ జక్కుల రమేష్ , మండల నాయకులు ఎండిగా రవీందర్రావు, ఆసాల సారయ్య , రాజేశ్వరరావు, పోచాలు, కిరణ్, ప్రవీణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కల సాకారమైంది

- 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది
- అసమానతలను సరిచేసేందుకే వర్గీకరణ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కావ్య
- అంబేద్కర్, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



వరంగల్ బ్యూరో, (నినాదంన్యూస్): మాదిగ, మాదిగ ఉప కులా కల సాకారమైందని, 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించిందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ.బీ.సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ, మాదిగ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కావ్య పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగఫలాలు, రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని తెలిపారు. సుదీర్ఘ పోరాటానికి నిన్న ఫలితం లభించిందని, మాదిగ మాదిగ ఉపకులాల కల సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాల వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని, షెడ్యూల్ కులాల్లో ఉన్న అందరం కూడా అన్నదమ్ములమేనని స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాలలో ఉన్న అసమానతలను సరిచేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశమని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తూ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు ఇబ్బంది లేకుండా బందోబస్తు ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే



మహదేవపూర్ ఫిబ్రవరి, 5 ( నినాదం న్యూస్): కాళేశ్వర క్షేత్రంలో జరుగబోయే మహాకుంబాభిషేకం, మహాశివరాత్రి, సరస్వతీ పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో ఆయన పర్యటించి పలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 7నుంచి రెండు రోజుల పాటు జరిగే మహా కుంబాభిషేకం, మహాశివరాత్రి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్న క్రమంలో ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వాహనాలకు సరైన పార్కింగ్ కల్పించాలని, ట్రాఫిక్ జాం కాకుండా చూడాలని ఆయన సూచనలు చేశారు. అనంతరం కాళేశ్వర ఆలయ పరిసరాలు, మెయిన్ ఘాట్, వీఐపి ఘాట్ , బైపాస్ రోడ్డును స్వయంగా తిరుగుతూ పరిశీలించి సూచనలు చేశారు. ఆయనతో పాటు కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాంచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై జి.తమాశ రెడ్డితో పాటు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణపై కుత్బుల్లాపూర్ డీటీకి ఫిర్యాదు

## తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5 (నినాదంన్యూస్ )** కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం డివిజన్‌లో సర్వే నంబర్లు 329/1, 307, 335 ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆకుల సతీష్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహసిల్దార్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, చందు, ముకేష్ తదితరులు పాల్గొని రెవెన్యూ అధికా రులకు ఫిర్యాదు చేసి వివరాలు తెలిపారు. రెవెన్యూ అధికారులకు అందించిన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం సర్వే నంబర్ 329/1 (చింతాల్ చెరువుపక్కన) ప్రభుత్వ భూమిలో అక్ర మంగా 45 చిన్న నిర్మాణాలు చేసి విక్రయాలు చేస్తు న్నారు.సర్వే నంబర్ 307 (ఇంకాయ్స్ సెంటర్ పక్కన) 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, మట్టితో నింపి కొత్త నిర్మాణాలు చేపడుతున్నారు. సర్వే నంబర్ 335 (మద్దెల చెరువు ప్రాంతం) చెరువు ఎఫ్.టీ.ఎల్, బఫర్ జోన్ భూమిని అక్రమంగా పూడ్చి, కొత్త నిర్మాణాలకు సిద్ధంచేస్తున్నారు.అక్రమంగా విద్యుత్‌కనెక్షన్లు, మీటర్లు మంజూరు చేయడం ఏవిధంగా జరుగుతోందని ప్రశ్నించారు.ఫిర్యాదులో ప్రజలు పాల్గొన్నారు. ఈ ఫిర్యా దుపై అధికారులు తక్షణమే స్పందించి, ప్రభుత్వ భూములను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితులకు పరిహారం..

**- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య**

**- త్వరగా భూసేకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశం**



**వరంగల్ బ్యూరో, (నినాదంన్యూస్):** పరకాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల మీదుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే భూములకు సంబంధించి పలువురు రైతులకు పరిహారం అందిస్తామని, మిగిలిన రైతుల వద్ద నుండి డాక్యూమెంట్స్ సేకరించి వారికి త్వరగా పరిహారం అందేవిధంగా తహసీల్దార్లు చర్యలు చేపట్టాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పరకాల డివిజన్ పరిధిలో గ్రీన్ఫీల్డ్ హైవే కోసం సం బంధిత భూముల రైతులకు పరిహారం చెల్లింపు అంశంపై నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధి లోని ఆత్మకూరు, పరకాల, దామెర, శాయంపేట, మండలాల్లో సంబంధిత రైతులకు ఇప్పటి వరకూ ఎంతమందికి ఇంకా పరిహారం చెల్లించాలనే వివరాలతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులను తహసీల్దార్లు కలెక్టర్‌కు వివరిం చారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. భూములిచ్చిన రైతుల్లో పరిహారం అందని వారినుండి డాక్యుమెంట్స్ సేకరించి పరిహారం అందించి త్వరగా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కే నారాయణ, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు జగన్ మోహన్ రెడ్డి, జ్యోతి వరలక్ష్మి దేవి, విజయలక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి అగ్ని ప్రమాదం దురదృష్టకరం..

**ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.**

**శ్రమించిన అధికారులు రిస్క్ టీమ్‌కు కార్పొరేటర్ శ్రీదేవి ధన్యవాదాలు**





**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి5,( నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా సర్వోదయ కెమికల్ కంపెనీలో మంళ వారం జరిగిన భారీ అగ్ని ప్రమాదం సంఘటన దురష్టకరం.. బుధవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఐల చైర్మన్ రోషి రెడ్డి గతో కలిసి కార్పొరేటర్ పరిస్థి తులను తెలుసుకున్నారు. ఇటువంటి ఘటన జరగడం చాలా బాధాకరం అని ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అన్నారు. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని ఎప్పటికప్పుడు అన్ని విభాగాల అధికారులతోటి మాట్లాడుతూ ఫైర్ డిపార్ట్మెంట్ తో కలిపి అన్ని విభాగాల డిపార్ట్మెంట్ వారు అందుబాటులో ఉండి చాక చిక్యంగా చక్కగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారని అన్ని విభాగాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఆమె తెలియజేశారు. అగ్ని ప్రమాదం ఏ విధంగా సంభవించింది అన్న దాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకుంటానని ఏమైనా తప్పిదాలు జరిగి ఉంటే కఠిన మైన చర్యలు తప్పవని హెచ్చరించారు..

# నినాదం కథనాలతో కదులుతున్న డొంక

**అక్రమాలపై విచారణ చేపట్టిన అధికారులు**

**పంచాయతీ కార్యదర్శికి మెమో**

**పక్కదారి పట్టిన నిధులు కొన్నిసర్కార్ ఖజానాలో జమ**



మల్లూరు జీపీ నిధులు గోల్ మాల్?

నినాదం
NINADAM TELANGANA Page 7 02 Feb 2025
https://epaper.ninadam.co.in/clip/267634



జీపీ నిధులు గోల్‌మాల్.?

నినాదం

**మంగపేట, ఫిబ్రవరి 5 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని నర్సాయిగూడెం, మల్లూరు గ్రామ పంచాయతీలలో నిధులు దుర్వినియోగంపై నినాదం దిన పత్రికలో వచ్చిన ప్రత్యేక కథనాలతో ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన అక్రమాల డొంక కదులుతుంది. ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన అవినీతి వెలుగులోకి వస్తుంది. పంచాయతీ నిధులను పక్క దారి పట్టించిన ఘనులు తాము చేసిన ఘనకార్యం బయటపడకుండా ఉండడం కోసం తేలు కుట్టిన దొంగలా అందులో కొన్ని నిధులను సర్కార్ ఖజానాకు జమ చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి వివరాలు. మండలంలోని నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి కొన్ని రోజుల పాటు ఇంచార్జ్ కార్యదర్శిగా పని చేసిన కె.కిషోర్ కుమార్ గ్రామ పంచాయతీకి చెందిన సుమారు తొంబై వేల రూపాయలను నిభందనలకు విరుద్ధంగా చెల్లింపులు చేసినట్లు తెలవడంతో ఈ విషయంపై నర్సాయిగూడెం జీపీ నిధులు గోల్ మాల్ ?, పలు పనుల పేరుతో తొంబై వేలు మళ్లింపు, రాజుపేటలోని ఓ ఎలక్ట్రికల్ షాప్ కి చెల్లింపు అంటూ నినాదం దినపత్రికలో జనవరి 30 న ప్రత్యేక కథనం వచ్చింది. నినాదం దిన పత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో మంగపేట మండల పంచాయతీ అధికారిణి ( ఎంపీఓ ) ఎం.మమత జనవరి 30 న నర్సాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంకు వెళ్లి పంచాయతీ రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. అనంతరం మండల పంచాయతీ అధికారిణి ( ఎంపీఓ ) ఎం.మమత క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి గతంలో నర్సాయిగూడెం గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శిగా, ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ)గా పని చేసి ప్రస్తుతం మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కె.కిషోర్ కుమార్ కు మెమో జారీ చేసినట్లు తెలిసింది . అదే విధంగా మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీకి సంబంధించి 2023 సంవత్సరానికి సంబందించి కొన్ని నిధులు , 2024 సంవత్సరానికి సంబందించి కొన్ని నిధులు పక్కదారి పట్టినట్లు, మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో వసూలు చేసిన పైసలలో ఒక లక్ష తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై రెండు రూపాయలను సబ్ ట్రెజరరీ ఆఫీస్ ( ఎస్టీఓ) లో జమ చేయకుండా ఆ సమయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వ్యక్తి తన వద్దనే ఉంచుకున్నట్లు తెలిసింది. దీంతో మల్లూరు జీపీ నిధులు గోల్ మాల్ ?, ఎస్టీఓలో జమ కాని పైసలు అంటూ నినాదం దినపత్రికలో ఫిబ్రవరి 2న మరో ప్రత్యేక కథనం వచ్చింది. దీంతో మంగపేట మండల పంచాయతీ అధికారిణి ( ఎంపీఓ ) ఎం.మమత మల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంకు వెళ్లి పంచాయతీ రిజిష్టర్లను, రికార్డులను పరిశీలించారు. కాగా నినాదం దినపత్రికలో వచ్చిన కదనాలకు తోడు అధికారులు విచారాణ చేపట్టడంతో మల్లూరు గ్రామ పంచాయతీకి సంబంధించి పక్క దారి పట్టిన నిధులలో సుమారు ముప్పై వేల రూపాయలు గత రెండు రోజుల క్రితం సబ్ ట్రెజరరీ ఆఫీస్ ( ఎస్టీఓ) లో జమ చేసినట్లు తెలుస్తుంది. కాగా నర్సాయిగూడెం, మల్లూరు గ్రామ పంచాయతీలలో జరిగిన అవకతవకలపై అధికారులు మొక్కుబడిగా విచారణ చేపట్టి చేతులు దులుపుకుంటారో లేక అక్రమాలకు పాల్పడ్డ వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటారో చూడాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై చర్చించుకుంటున్నారు.

# కలెక్టర్‌కు కుంభాభిషేక ఆహ్వాన పత్రిక

**భూపాలపల్లి, ఫిబ్రవరి 5 ( నినాదం న్యూస్):** ప్రముఖ కాళేశ్వరం దేవస్థానంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరుగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాలకు ఆహ్వానిస్తూ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ఆలయ ఈఓ మహేష్ ఆహ్వాన పత్రికను అందచేశారు.కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లు వివరాలను ఈఓ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహా కుంభాభిషేకం మహోత్సవాలకు రాష్ట్ర నలుమూ లల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముం దని, వేడుకలను విజయవంతంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. మహా కుంభాభిషేకం మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మికంగా గొప్ప అనుభూతిని కలి గిస్తాయని, దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ఏర్పా ట్లకు పూర్తి సహాయ సహకారాలు అందిం చేందు కు జిల్లా యంత్రాంగం సిద్ధంగాఉంటుందన్నారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

**గార్డెన్ ఫెస్టివల్‌లో జిల్లాకు**

**బహుమతి రావడం ఆనందదాయకం**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



రాష్ట్ర ప్రభుత్వం 4న నిర్వహించిన గార్డెన్ ఫెస్టివల్ లో పోటీల్లో ఉద్యాన విభాగంలో జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయానికి ఉత్తమ ఉద్యాన విభాగంలో రోలింగ్ ట్రోఫీ, గోల్డెన్ గ్రీన్ సర్టిఫికేట్ లభించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన 8వ గార్డెన్ ఫెస్టినల్, 2వ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ యొక్క ముగింపు ఉత్సవం సందర్భంగా ఈ అవార్డు ప్రదానం చేయబడినట్లు తెలిపారు. మన జిల్లా తరుపున జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కె శ్రీకాంత్‌రెడ్డి ఈ అవార్డును రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమ గౌరవనీయ సంచాలకుల చేతులమీదుగా అందుకున్నారని తెలిపారు. బుధ వారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్ లో ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ రాహుల్ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు.

## స్వాములవారి లింగోటం

**లింగాన్ని తాకిన సూర్యకిరణాలు**

**చౌటుప్పల్,ఫిబ్రవరి 5(నినాదం న్యూస్):** మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వరా స్వామి పురాతన దేవాలయం లో బుధవారం ఉదయం సూర్యోదయం వేళ సూర్యభగవానుని కిరణాలు శివలింగాన్ని తాకిన సందర్భాన్ని చూసిన భక్తులు పరవ శించి పోయారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ ఓంకారేశ్వర స్వామిని భక్తితమొక్కుకున్నారు. పురాతన శిల్ప కళను,కట్టడాలను పలువురు కొనియాడారు.ఈ అద్భుతమైన దృశ్యాన్ని ఒక భక్తుడు తన కెమెరాలో బందిం చాడు. అది సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన పెద్ది



**నర్సంపేట, ఫిబ్రవరి 5(నినాదం):** ఖానాపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. రాగంపేట గ్రామంలో ఓ పత్రిక సీనియర్ రిపోర్టర్ తడుగుల స్వామి తండ్రి తడుగుల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అరుగుల యాకస్వామి తల్లి ముత్తమ్మ కుటుంబాన్ని, ఇటీవలే మృతి చెందిన కోలా కృష్ణ కుటుంబాన్ని పెద్ది పరామర్శించడం జరిగింది. మనుబోతులగడ్డ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జున్ను భిక్షం ఆనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన షేక్ మహబూబ్ పాషా కుటుంబాన్ని కలిసి ఆరోగ్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. నాజీతండ గ్రామా బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంగోత్ వెంకన్న తండ్రి అంగోతు పాప మరణించగా వారి కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, మాజీ సర్పంచ్లు, క్లస్టర్ బాధ్యులు, వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువయ్యేలా అందరం కృషి చేయాలి

**ప్రభుత్వ ఉద్యోగులు ఇరుపక్షాలకు వారధిలా పని చేయాలి**

**నూతనంగా విధుల్లో చేరిన గ్రూప్4 అభ్యర్థులతో కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగుల బాధ్యత అత్యంత కీలకమని, విధుల నిర్వాహణలో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్-4 ద్వారా ఎంపికై కలెక్టరేట్ లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ సహాయకులతో ముకాముఖీ అయ్యారు. ముందుగా గ్రూప్ 4 ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల అభినందించారు. ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో అంకితభావం, సేవా దృక్పథంతో పని చేయాలని, వివిధ సేవల నిమిత్తం ప్రజలు వస్తుంటారని సేవల్లో మన్ననలు పొందాలని సూచించారు. ఫైల్స్ నిర్వహణలో ఏదేని సలహాలు, సూచనలు కొరకు పై అధికారులు సూచనలు తీసుకోవాలని, పెండింగ్. లేకుండా ఎప్పటి కపుడు క్లియర్ చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు అంకితభావం, నిబద్ధత, సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. విధులను నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరారని, మీరందరు ఎంతో కృషి పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించారని, ఆ స్పూర్తి, పట్టుదలను విధుల నిర్వాహణలో పాటిస్తూ ప్రజలకు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని సూచించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య**

**మంచిర్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అభ్యర్థి మల్క కొమురయ్య పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ, సీపీఎస్ రద్దు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెండింగ్ డీఏ, 317 జీవో రద్దు వంటి ఎన్నో సమస్యలతో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఎన్నో హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక గాలికొదిలేసిందని ఆరోపించారు. గతంలో టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారంత ప్రభుత్వానికి తొత్తులుగా మారి సమస్యలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## యువతకు తీవ్ర నిరాశ కలిగించిన బడ్జెట్

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ**




**చౌటుప్పల్,ఫిబ్రవరి 5(నినాదంన్యూస్):** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు ఉపాధి కల్పిస్తున్నట్లు పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎక్కడ కనిపించలేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డివైఎఫ్ఐ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో యువత ఉపాధి అనే అంశంపై ఎలాంటి బడ్జెట్ ప్రతిపాదన లేకపోవడం విడ్డూరమన్నారు. మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా పేరుకే తప్ప వాటిని అభివృద్ధి చేయడంలో వాటికి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బడ్జెట్లో యువత ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తూ యువత పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ యువతను అభివృద్ధి పథంలో ముందుకు నడపకుండా వెనుకకు నెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బోదాసు నరేష్, గుడ్డేటి సుజిత్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నాయకులు బోయ సాయి తదితరులు పాల్గొన్నారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** వరంగల్‌లో ఆర్.సి.సి (రేవంత్ క్రియేటివ్ కాన్సెప్ట్స్) ఆద్వర్యంలో నిర్వహించనున్న సద్గురు సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి వేడుకల పోస్టర్ ను మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ ఆవిష్కరించారు. వరంగల్ జిల్లా కొమ్మల లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బంజారా భాష (గోర్బోలి) ఒక "లిపిలేని ప్రామాణికత" అనగా ఒక భాష ఆధిపత్యం లేకుండా, అక్షర బద్ధం కాకున్నా, సుదీర్ఘకాలం నోటిమాట ద్వారా పున రుత్పత్తి అవుతూ, శుద్ధంగా మరియు పరిపూర్ణంగా తన ప్రత్యేకతను కొనసాగింస్తు రావడం. ఇది ముఖ్యంగా ఆదిమ గిరిజన సమాజాలకు సంబంధించిన సంస్కృతుల గురించి చెప్పబడుతుంది. ఇది ఒక సామాజిక ప్రామాణికతకు చిహ్నం. లిపిలేని తమదైన భాష, కవిత్వం, కథలు, పాటల సాహితీ సంస్కృతి రూపంలో తమ ప్రామాణికతను నిలబెట్టుకున్నా యి. దేశ విదేశాలలో వివిధ పేర్లతో పిలవబడుతున్న బంజారా సమాజం మాట్లాడే భాషను "గోర్బోలి" అని వాడుకలో ఉంది. ఈ భాష కు లిపి లేదు అంటే అక్షరబద్ధం కాబడలేదు, కానీ ఈ మాతృభాష వేల సంవత్సరాలు గా బంజారాల సంచార జీవనములోని సంస్కృతిక వారసత్వ సంపద, జ్ఞాపకాలు, అనుభవాలు, వీరత్వాన్ని, ఆధ్యాత్మిక గురువుల ఇతిహాసం చరిత్రగా రూపం దాల్చకున్న, వచనపరంగా బంజారాల సహజ కవులు భాట్, ఢాడి కళాకారుల ద్వారా తరతరాలుగా మోసుకువెళుతు సంక్రమింపచేస్తుంది. పిల్లలు పుట్టుకతో నే బంజారా మాతృభాష మాట్లాడతారు. బంజారాలు కలుసుకున్నప్పుడు "రామ్ రామ్" అని, జై సేవాలాల అని పలకరించడం వారి భాష, ఆధ్యాత్మిక గురువు పట్ల వారికి ఉన్న ప్రేమ, భక్తిని చాటుతుంది. బంజారాలు ఎక్కడ ఉన్న వారి సంస్కృతి, ఆచారాలు గొప్పవి అని పేర్కొన్నారు

## విప్లవ సాంస్కృతికోద్యమం నిర్మాణానికి పూనుకుందాం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (నినాదం న్యూస్):** విప్లవ సాంస్కృతిక ఉద్యమం నిర్మాణానికి ప్రతి ఒక్కరు పూనుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి, కోటేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రం లోని పాత వ్యవసాయ మార్కెట్ నుండి శంకర్ విలాస్ మీదగా కొత్త బస్ స్టాప్ నుండి భారీ ర్యాలీ గా తిరుమల గ్రాండ్ వరకు చేరుకొని అరుణోదయ జండా ఆవిష్కరణ అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి, నాగన్న ఆవిష్కరణ చేశారు. అనంతరం విలీన సభ రాష్ట్ర అధ్యక్షులు వేణు అధ్యక్షతన జరిగింది. ప్రారంభ ఉపన్యాసంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి, కోటేశ్వరరావు విప్లవ సంస్కృతికి ఉద్యమాన్ని మరింతగా తీవ్రతరం చేయాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని బుధవారం సూర్యాపేటలో జరిగిన రెండు అరుణోదయ సంస్థలు రానున్న కాలంలో ఈ కర్తవ్యాన్ని తమ భుజాల మీద ఎత్తుకోవాలని అన్నారు. కళ కళ కోసం కాదని అది ప్రజల కోసమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అట్ల కృషి చేస్తూ తమ ప్రాణాలను అరుణోదయ కోసం అర్పించిన కానూరి వెంకటేశ్వరరావు, అరుణోదయ రామారావు, వై వెంకన్నలు చూపిన బాటలో ముందుకు కొనసాగాలని కోరారు. దేశంలో పెను ప్రమాదంగా ముందుకొస్తున్న కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తుపాకి తూట ఎంత బలమైనదో . కళాకారుడు చేతిలోని డప్పు,కకాళీ గజ్జలు అంత బలమైనవి గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలను ప్రజలకు అర్థం చేయించడంలోనే గాకుండా కళల కోసం తమ ప్రాణాలను అర్పించిన వారందరి వారసత్వంలో కొనసాగుతున్న అరుణోదయ నిజమైన విప్లవ సంస్కృతిక సంస్థ అని అన్నారు. ఈ విలీన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే గోవర్ధన్, ఆవునూరి మధు సూర్యాపేట జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, రాయి కృష్ణ,డాక్టర్ రంగారెడ్డి, ధర్మార్జు న్ చిన్ని, భద్రయ్యలు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, ఉదయగిరి, చిరంజీవి, కిషన్, కంచన పల్లి సైదులు, సంజీవ, బొంగరపు వెంకన్న, లక్ష్మి, జ్యోతి, రాజ మల్లయ్య, ఉమేష్, నాగేష్, వెంకన్న, పవన్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మయ్య ,బొడ్డు శంకర్,ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, వి,నర్సింహా రావు,పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కంచనపల్లి సైదులు, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పివైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, ప్రవీణ్, సామా నర్సి రెడ్డి, రమేష్, ప్రవీణ్, సంజీవ్ రెడ్డి మెబెల్లి తదితరులు పాల్గొన్నారు

## ఉచిత శిక్షణకు 9లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఆర్ఆర్‌బీ, ఎస్-ఎస్‌సీ బ్యాంకింగ్ రిక్రుమేంట్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణకు ఈ నెల 9వ లోగా దరఖాస్తు చేసుకోవాలని బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.ఎం పీ వీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులుwww.tgbcstudycircle.cgg.gov.in% అన్ లైన్ ద్వారా ఈ నెల9లోగా దరఖాస్తు చేసుకోవచ్చని అయన సూచించారు. అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2లక్షలకు మించ కూడదని అయన పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ నియమం ప్రకారం ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులకు ఈ నెల 12 నుండి 14 వరకు సర్టిఫికేట్ వేరిఫికేషన్ ఉంటుందని, 15 నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని అయన తెలిపారు. మరిన్ని వివరాలకు 0870-25711952 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.